# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 326 పేజీలు - 6 బుధవారం 16 అక్టోబర్ 2024


## మీరే అనుమతిచ్చి.. మీరే వ్యతిరేకిస్తారా?: బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 15:** లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు భారాసకు బుద్ధి చెప్పినా మార్పు రాలేదని కేంద్రమంత్రి బండి సంజయ్ మండి పడ్డారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి మీ హాయంలోనే అనుమతిచ్చి.. ఇప్పుడు మీరే వ్యతిరేకిస్తారా? అని ప్రశ్నించారు. దేశ భద్రత వ్యవస్థ ఏర్పాటును వ్యతిరేకించడ మంటే.. దేశ ప్రయోజనాలను వ్యతిరేకించినట్టేనని పేర్కొన్నారు. రాడార్ వ్యవస్థకు ఎందుకు అనుమితిచ్చారో నాడు సీఎంగా ఉన్న కేసీఆర్‌ను అడగాలని కేటీఆర్‌కు సలహా ఇచ్చారు.



# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

- రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. వివరాలు 2లో

## ఆత్మనిర్భర్'లో భాగంగా..
# డేటా సెంటర్లు

- దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
- టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్15:** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. వివరాలు 2లో

## వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి.. కేటీఆర్ డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు వివరాలు 2లో

## ఇవిఎంలను తప్పు పట్టడం సరికాదు

**ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా: సిఇసి**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్15:** ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారని అన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. వివరాలు 2లో




## మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** దేశంలోని మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు తెలిపింది.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా.. ఝార్ఖండ్లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## ఐఏఎస్లకు షాక్...



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** క్యాట్లో ఐఏఎస్లకు షాక్ తగిలింది. డీవోపీటీ ఆర్డర్స్ ప్రకారం రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది.

# కలసి ముందుకు వెళ్లండి

**- మెదక్ నేతలతో పిసిసి చీఫ్ మహేశ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. గాంధీభవన్ లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక చేశారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రౌండ లెవల్‌లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచే యాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.



# రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు.



వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్‌ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజి ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ాఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు.' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్తో వీహెచ్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు ఈరోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్తో సమావేశమయ్యారు. హైడ్రా కార్యా లయంలో కమిషనర్ను కలిసిన వీహెచ్ అంబర్పేటలో బతుకమ్మ కుంట భూవ్యవహారంపై చర్చించారు. అంబర్పేటలోని బతుకమ్మ కుంటను ఆక్రమించారని, నిర్మాణాలు చేపట్టారని వీహెచ్ ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నారు. తాజాగా, హైడ్రా వచ్చిన నేపథ్యంలో ఆయన బతుకమ్మకుంట అంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## ఎన్నికల్లో ఉచితాలపై సుప్రీంకోర్టులో పిటిషన్. కేంద్రం, ఈసీకి నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** ఎలక్షన్ల ముంగిట రాజకీయ పార్టీలిచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణిస్తూ ఆదేశాలివ్వాలన్న పిల్పై ముందడుగు పడింది. కేంద్రం, ECIకి సుప్రీం నోటీసులు ఇచ్చింది. ఇదే అంశంపై నమోదైన పెండింగ్ కేసులనూ ఈ పిటిషన్కు ట్యాగ్ చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా వెంటనే పటిష్ఠ చర్యలు తీసుకొనేలా ECIకి ఆదేశాలివ్వాలని పిటిషన్దారులు సుప్రీం కోర్టును కోరారు. విచారణపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం: టాటా గ్రూప్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్స్, బ్యాటరీల తయారీ రంగంలో వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. తయారీ రంగంలో జాబ్స్ క్రియేట్ చేయలేకపోతే అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్న భారత్ లక్ష్యం నెరవేరదని అన్నారు. 100మిలియన్ల ఉద్యోగాలను సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక్కో మ్యానుఫ్యాక్చరింగ్ జాబ్ వల్ల 8-10 ఇన్డైరెక్ట్ జాబ్స్ క్రియేట్ అవుతాయన్నారు.

## జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్ను కొట్టివేసిన కోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్15:** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్ను రంగారెడ్డి జిల్లా కోర్టు కొట్టివేసింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్పై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో జానీ మాస్టర్ అరెస్టయ్యాడు. ప్రస్తుతం హైదరాబాద్లోని చంచల్గూడ జైల్లో ఉన్నాడు. రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టులో ఇటీవల జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా, విచారణ అనంతరం ఈ రోజు కొట్టివేసింది. జానీ మాస్టర్ అరెస్టయ్యాక నార్సింగి పోలీసులు కోర్టు అనుమతితో అతనిని నాలుగు రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించారు.

## 22న తరగతులను బహిష్కరించాలి: ఆర్.కృష్ణయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు 22న తరగతులను బహిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపుని చ్చారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, స్కాలర్షిప్ రూ.5,500 నుంచి రూ.10వేలకు పెంచాలనే డిమాండ్తో కలెక్టరేట్లు, ఎమ్మార్వో ఆఫీసులను ముట్టడించాలని ఓ ప్రకటన విడుదల చేశారు. డిగ్రీ కాలేజీలను నిరవధికంగా బంద్ చేయాల నే నిర్ణయాన్ని యాజమాన్యాలు ఉపసంహరించుకోవాలని కోరారు.

## తొలగిన అడ్డంకి..యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు అడ్డంకి తొలగిపోయింది. ఈ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. ప్రిలిమ్స్లోని 7 ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని కోరారు. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## హైదరాబాద్‌లో అర్ధరాత్రి ఐటీ ఉద్యోగినిపై ఆటోలో దారుణం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** హైదరాబాద్ లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై ఆటోలో ఇద్దరు యువకులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నిన్న అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నిన్న అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలోని ఆర్సీ పురంలో ఐటీ ఉద్యోగిని ఆటో ఎక్కింది. అర్ధరాత్రి 2.30 ప్రాంతంలో ఆటో మసీద్ బండ ప్రాంతానికి చేరుకుంది. అక్కడ ఆమెపై ఆటో డ్రైవర్ తో పాటు, మరో యువకుడు ఆటోలోనే లైంగికదాడి చేశారు. అనంతరం ఆమెను మసీద్ బండ వద్దే వదిలేసి పోయారు. తనపై జరిగిన అఘాయిత్యంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఇవిఎంలను తప్పు పట్టడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమధానమిస్తామన్నారు. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్, పశ్చిమబెంగాల్‌లోని జసిర్‌హట్ లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజీపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా..?: కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలు: పరిశీలకులుగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలకు ఏఐసీసీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా వారిని నియమించింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు 11 మందిని నియమించగా ఇందులో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఇక, ఝార?ండ్కు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని పరిశీలకులుగా నియమించారు.

## వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి.. కేటీఆర్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటమాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

### - పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఓజీఠ।బఠ ఐబీపజీస ఉనీబీట: కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్లు పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామన్నారు మంత్రి సీతక్క.

# నర్సంపేటలో పోలీసుల వింత వైఖరిపై వరంగల్ సిపికి లేఖ

**- సామాన్య ప్రజలకు రక్షణ కరువు - అక్రమ వసూళ్లతో, భూకబ్జాలకు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కు**

**- నర్సంపేటలో శాంతి భద్రతలు కరువు - బిఆర్ఎస్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**





**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 15:** నర్సంపేట నియోజకవర్గ మాజీ బి. ఆర్.ఎస్. పార్టీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట తాజా పరిస్థితులపై స్టేషన్లో జరుగుతున్న వ్యవహార శైలి పై వరంగల్ సి పి కి లేఖ రాయడం జరిగింది.ఆ లేఖలో.. నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో అదుపుతప్పిన శాంతి భద్రతలు, ప్రజల పట్ల పోలీసుల వ్యవహారశైలి గురించిప్రస్తావిస్తూ.. నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్లలో సామాన్య ప్రజలు నేరుగా తమ సమస్యలపై పిర్యాదులు చేసే పరిస్థితి నేడులేదు గత కొన్ని నెలలుగా పోలీసుల యొక్క మాటతీరు,వ్యవహార శైలి ప్రజలను అవమాన పరిచే విధంగా కించ పరిచేదిగా ఉంది అని.ప్రతీ పిటీషన్ వెనక ఏ పార్టీ వారు ఉన్నారనే కోణంలోనే పోలీసులు పిర్యాదులు స్వీకరిస్తున్నారు అని అధికార పార్టీ వారి తరపున వచ్చే పిటీషన్లకు మర్యాదగా ప్రవర్తిస్తూ మద్దతునిస్తూ బీఆర్ఎస్ మరియు ఇతర పార్టీ వారి పిర్యాధులైతే అమర్యాదగా ప్రవర్తించడం అనేక సంఘటనలు గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. అంతేకాకుండా అధికారపార్టీతోకుమ్మక్కైపిర్యాదులు చెప్పించడం, దాని పరిష్కారం పేరుతో వసూళ్ళకు పాల్పడటం విచ్చల విడిగా జరుగుతుంది అని కొన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు పిటీషన్ దారున్ని నీది ఏ పార్టీ అని ప్రశ్నిస్తున్నారు పిర్యాదుదారుడు ప్రతిపక్ష పార్టీ వ్యక్తి అయితే అధికారపార్టీ పిర్యాదు రాకముందే పిటీషనర్‌కు వ్యతిరేఖమైన మాటలు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అనేక సంఘటనల్లో పోలీసుల వైఫల్యం,అధికార పార్టీ వారి మాటలకుప్రభావితంఅవుతూ వారికి దాసోహం అయి పనిచేస్తూన్నారు తప్ప ప్రజల కోణంలోపోలీసులు పనిచేయడం లేదు అని తెలియ జేయడం జరిగింది. అదేవిధంగా గత కొన్ని నెలలుగా జరుగుతున్న తతంగం పదుల సంఖ్యల్లో కేసుల్లో పోలీసులు వ్యవహరించిన తీరు అనేకం ఇతర అక్రమాలపై అన్ని రకాలతో కూడిన ఆధారాలను తమకు అంద చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిపైప్రత్యేకఇంటెలిజెన్స్,ఎస్బీ.ఎలా రిపోర్ట్ చేస్తున్నారో తెలుయదు.డివిజన్ లో జరిగిన అనేక సంఘటన పట్ల ఉన్నత స్థాయి అధికారితో విచారణ చేపడితే అన్ని రకాల ఆదారాలు పోలీస్ అధికారులకు అందజేయడం జరుగుతుంది. అయితే గత 10 ఏండ్లు తాము అధికారంలో ఉన్నాము పరిపాలన సాగించాము.ఎక్కడా కక్షపూరిత రాజకీయాలు,రాజకీయ విద్వేషాలు అరాచకాలకు తాము పాల్పడలేదు ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు శాంతియుతమైన నర్సంపేట ప్రాంతం నేడు అశాంతి వైపు నడిపే కుట్ర చేస్తున్నది ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులే కుట్రలు చేస్తే ప్రజలు పోలీసుల వద్దకు వస్తారు అలాంటి పోలీసులే ఈ రకంగా ప్రజలకు వ్యతిరేఖంగా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలి.శాంతి భద్రతల వైఫల్యానికి కొన్ని ఉదాహరణలు సైతం మీ ముందు ఉంచుతాము.చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఇప్పటివరకు 4 గురు ఎస్ అచ్,ఓ లు మారారు నర్సంపేట పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న వసూళ్ళ దందా తతంగం, అరాచకాలు, ప్రజాప్రతినిదులను అగౌరవ పర్చటం, కబ్జాలకు పోలీసులే నిలబడి హద్దులు ఏర్పాటు చేయించడం లాంటీ ఘటనలు,వాటి ఆధారాలు ఉన్నాయి..అనేక దందాలలో పోలీసులు ప్రత్యక్షంగానే పాల్గొంటుండటం బహిరంగ రహస్యం.నియోజకవర్గంలో ఎవరిని అడిగినా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తారు.నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఇప్పటికి 8 మంది ఎస్ ఐ లు మారారు..దుగ్గొండి సర్కిల్ లో 10 నెలల్లో 3 మంది సీఐలు మారటం జరిగింది..దీన్ని బట్టి శాంతి భద్రతలు ఏ స్థాయిలో విఫలం చెందాయో అర్థం చేసుకోవచ్చు.దీనికి భాద్యులు ఎవరనేది విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం..ఈ ఘటనలకు సంబందించిన అన్ని ఆధారాలను గత మూడు నెలలుగా మా మండల నాయకుల ద్వారా సేకరించడం జరిగింది.ప్రశాంతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో హింస,కక్ష పూరిత రాజకీయాలకు వేదిక చేయడం హేయమైన చర్య.పోలీసులు ఈ అక్రమాలకు అండగా నిలబడటం మంచిది కాదు..ఈ అంశంపై సమీక్ష నిర్వహించి,ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము.అన్నారు అంతేకాకుండా గతంలో మెడికల్ కళాశాల వ్యవస్థాపకునిగా నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి స్వయంగా ముఖ్యమంత్రిని మంత్రులను నేను లేఖ ద్వారా ఆహ్వానిస్తే నన్ను హౌస్ అరెస్ట్ చేయడంతో పాటు మా మండల నాయకత్వాన్ని జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం పోలీస్ దుశ్చర్యంగా భావిస్తున్నాను.అని లేక ద్వారా తెలియజేయడం జరిగింది.

## తొర్రూరు డివిజన్‌లో ఘనంగా ఎఫ్ఏసిఎస్ పాస్టర్ సమావేశం.....





**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 15:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం నందు ఎఫ్ ఎ సి ఎస్, తోర్రురు డివిజన్ పాస్టర్ల ఫెలోషిప్ మీటింగ్ తోర్రురు మండలం చర్లపాలెం, గోపాలగిరి గ్రామంలో పాస్టర్ సుకుమార్ చర్చిలో పాల్గొనడం జరిగింది ఈ మీటింగ్ కు మహబూబాబాద్ జిల్లా నాయకులు విక్టర్ పాల్ అయ్యగారు, ఆనందరావు అయ్యగారు, పాల్గొని మాట్లాడుతూ.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గల పాస్టర్ లు అందరూ ఐక్యతతో ఉండాలని కోరారు ఆ తరువాత తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ధర్మారపు డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో పలు చర్చిలలో పనిచేస్తున్న పాస్టర్లకు కొంత పారితోషకాన్ని చెల్లించాలని నిరుపేద పాస్టర్లకు ప్రభుత్వం తరపున డబుల్ బెడ్ రూములు అందించాలని కోరారు రాజేష్ ఆనంద్ రావు జే ప్రవీణ్ యాకూబ్ సిహెచ్ యాకూబ్ విక్టర్ పాల్ ఆనందరావు డి డేవిడ్ రాజ్ జి డేవిడ్ రాజ్ ఏలియా రాజేష్ సుకుమార్ పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధిని స్కూల్లో ఘనంగా కలాం జయంతి



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 15:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం మాజీ భారత రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారత క్షిపణి పితామహుడు, మానవతావాది, మిస్సైల్ మాన్, భారతరత్న ఇలా ఎన్నో అవార్డులు తీసుకున్న వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించి అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్ప వ్యక్తి కలాం అన్నారు కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చారు కాగా ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని యాకాంతం గౌడ్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్..

**- పగటి దొంగ అరెస్టు..: ఎస్సై చిర్ర,రమేష్ బాబు...**




**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 15:** దొంగలు సాధారణంగా రాత్రులు పడి దొరికిన కాడికి దోసుకు పోతరంగా విన్నాం,కానీ ఈ దొంగ స్టైయిల్లే వేరు పగటి పూట తన దొంగ తనలే టార్గెట్ చేసుకొని వరుస దొంగ తనాలతో తన చత్తాచాటి చివరకు పోలీసులకు చిక్కిన సంఘటన చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై రమేష్ బాబు తెల్పిన ప్రకారం, తొర్రూరు మండలానికి చెందిన బాణోత్ నవీన్ దొంగతనమే వృత్తిగా స్వీకరించి నెల్లికుదురు మండలం లోని చుట్టూ పక్కల గ్రామాలు రాజుల కొత్తపల్లి, చిన్నముప్పారం, తొర్రూరు , మండలం సోమారం, దుబ్బ తండా గ్రామాలలో తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకొని పగలు సమయాలలో దొంగతనాలకు పాల్పడుతున్నా డాని ,దొంగతాననికి పాల్పడుతున్న నిందితుడు నవీన్ వ్యక్తిని పట్టుకొని ఒక ఐ ఫోన్ ,యమహా బైక్ ను స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

## మంథని ఆర్డీవో సస్పెన్షన్



**తొలి అక్షరం/మంథని,15:** మంథని ఆర్డీవో హనుమా నాయక్ ను గవర్నమెంట్ కి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఆయనపై వేటు వేసినట్లు సమాచారం. మంథనిలో ఇన్చార్జ్ ఆర్డీవో గా పెద్దపల్లిలో ఆర్డీవో గా విధులు నిర్వహించిన గంగయ్యను నియమిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఇందిరమ్మ కమిటీల్లో పదేండ్లుగా కష్టనష్టలకు ఓర్చుకొనీ పార్టీ విజయంలో భాగమైన కార్యకర్తలకు అవకాశం కల్పించాలి

**- యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్**



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 15:** పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామం లొ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీని గత 10 సంవత్సరాల నుండి బ్రతికించిన పార్టీ కోసం కష్టపడి పనీ చేసి పెండ్లం పిల్లలను వదిలేసి రాత్రినక పగలనక పార్టీ కోసం పనీ చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసినా ఓర్చుకున్న కార్యకర్తలకు విలువలు ఇవ్వండి అన్నారు బ్రతుకుతాం బాగుపడుతాం అంటు కాంగ్రేస్ పార్టీలోకి వస్తున్న వాళ్లకు కాదు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలోకి వాళ్ళ అవసరాల కోసం వస్తున్న వారికి కాకుండ నాయకులు గెలిచాక శాలువాలు కప్పే వారికి కాకుండ మీ గెలుపు కోసం జెండా మోసిన కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పదవుల్లో అవకాశాలు ఇవ్వండి అన్నారు పదేండ్ల నుండి కష్టపడినా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వని పక్షంలో కరుడు కట్టిన కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల పనీతిరు ఎల ఉంటుందో రానున్న రోజుల్లో చూస్తారు అన్నారు.

## "రాహుల్ గౌడ్"మరణం చాలా బాధాకరం..!!

**- మంచి యువకార్యకర్తను కోల్పోయాం.. - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్...**







**తొలి అక్షరం,నెల్లికుదురు/అక్టోబర్ 15:** మంచి భవిష్యత్ ఉన్నటువంటి రాహుల్ గౌడ్ మరణం చాలా బాధాకరం మని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ విచారం వ్యక్తం చేశారు.మంగళ వారం నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయినటినటువంటి పెరుమాండ్ల రాహుల్ గౌడ్(25) మనస్థాపానికి గురై హైదరాబాదు లో తను ఉన్నటి కిరాయి గది లో ఉరి వేసుకొని మరణించడం జరిగింది.వారి పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.శాసనసభ్యులు శ్రీ,డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా యువకులు క్షణికావేశంలో కన్నతల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చకూడదని,ఆవేదనవ్యక్తం చేస్తూ కష్టాల కడగండ్లు ధైర్యంతోఎదుర్కోవాల్లన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్ ప్రభుత్వం వారి యొక్క కుటుంబానికి అండదండగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవ్వరు అధైర్యపడవద్దని బరోసానిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లిప్రభాకర్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి , జిల్లా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ ,పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి ,పెరుమాండ్ల మల్లేశం,కత్తుల కిష్టయ్య, బండపెల్లి కిష్టయ్య,యూత్ నాయకులు పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించిన ఏసిపి కిరణ్





**తొలి అక్షరం/చెన్నారావుపేట,అక్టోబర్ 15:** మండల కేంద్రంలోని సమీప పోలీస్ స్టేషన్లో నర్సంపేట ఏ.సీ.పి కిరణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించడం జరిగింది.అదేవిధంగా చెన్నారావుపేటపోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను మరియూ పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక స్వాగతం ఏర్పాటు చేసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.సీ.పి కిరణ్ మాట్లాడుతూ...ఫిర్యాదులతో స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అదేవిధంగా పోలీసులు తమ విధి నిర్వహణలో ఎప్పుడు నిజాయితీ చూపిస్తూ ప్రజల యొక్క మన్ననలను అందుకోవాలి అని శాంతి భద్రతలకు విగాతం కలిగించే ఎటువంటిఎలాంటి విషయాలనైనా అరికట్టాలని మత్తు మాదక ద్రవ్యాల నియంత్రణ పైన నిఘా తప్పనిసరి ఉండాలి అని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా నెక్కొండ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట మండలం ఎస్సై రాజేష్ రెడ్డి,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి దశదిన కర్మ, సంతాప సభ

**- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు**

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్**



**తొలి అక్షరం/డోర్నకల్ /మరిపెడ,అక్టోబర్ 15:** ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో మృతి చెందిన రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి దశదిన కర్మ నాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయన అభిమానులు మరియు గ్రామ నాయకులు మండల స్థాయి నాయకులు జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో హాజరై వారికి నివాళులు తెలియజేశారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అధికార పార్టీ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మరియు పువ్వాడ నాగేశ్వరరావు నామ నాగేశ్వరరావు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ప్రతిపక్ష పార్టీ నుంచి కూడా అధిక సంఖ్యలో నాయకులు హాజరయ్యారు గతంలో ఆయన బిఆర్ఎస్ పార్టీలో పని చేసిన వ్యక్తి కావడంతో చాలామంది పెద్దపెద్ద నాయకులు హరీష్ రావు బండ ప్రకాష్ ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఎంపీ కవిత రెడ్యానాయక్ శంకర్ నాయక్ ఇంకా చాలామంది నాయకులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఎక్కడ ఉన్న ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము అన్నారు ఆయన మరణం డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి తీరని లోటు అని అలాంటి నాయకుడు మళ్ళీ రాడు అంటూ బాధపడ్డారు పార్టీ ఏ బాధ్యత అప్పగించిన తూచా తప్పకుండా పాటించే వ్యక్తి అని పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని పార్టీలు ఆయనను మోసం చేశాయి తప్ప ఆయన ఏ పార్టీని మోసం చేయలేదు అని అలాంటి ఈ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మరియు వివిధ నియోజవర్గ శాసనసభ్యులు, మరియు శాసనమండలి సభ్యులు, జిల్లా అధ్యక్షులు,జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు యువజన నాయకులు మండల స్థాయి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజులకు ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్దపీట వేయాలి

**- బీసీ కుల గణనలో ముదిరాజ్‌లు విధిగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలి - దశాబ్దాల కాలంగా ముదిరాజ్‌కు అన్యాయం - కుల గణనలో ముదిరాజు మత్స్య వృతిని ప్రత్యేకంగా నమోదు చేయించుకోవాలి - ముదిరాజ్ లలో చైతన్యం తీసుకొచ్చి పేర్లు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి - సంఖ్య పరంగా ముదిరాజ్ లకు ప్రభుత్వ పదవులు ఇవ్వాలి - ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏలో మార్చాలి - మత్స్య వృత్తి చేపట్టిన ముదిరాజ్‌లకు ప్రభుత్వం సబ్సిడీలు అందించాలి - తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్**



**తొలి అక్షరం/మరిపెడ/డోర్నకల్,అక్టోబర్ 15:**రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మొదలుపెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్ అందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయించుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని అర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా పదవులు లేక అట్టడుగు వర్గాలు రోజురోజుకు అట్టడుగుకు పోకుంటూ, సంపద వర్గాలు మరింత సంపద పెంచుకుంటూ పోతున్నారే తప్పా ఆర్థిక విధానాలతోని ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అట్టడుగు స్థాయిలో ఉన్న వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి బీసీ కుల గణన ఉపయోగపడుతుండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన, ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్ లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్ లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్ ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్ కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్ లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిండన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్యపారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని, మత్స్య కార్మికులలో 90 శాతం ముదిరాజులే ఉన్నందున బీసీ గణన ముందు,గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్య వృట్టి చేపట్టిన వారికి అనేక సబ్సిడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సిడీలు అందించాలని కోరారు. ముదిరాజ్ లు బిసి డిలో ఉండటం వలన ఉద్యోగ,విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీప్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్, మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్ ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాదు రాములు ముదిరాజ్, జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్, మారబోయిన కేశవ్ ముదిరాజ్, గొడుగు'వెంకన్న ముదిరాజ్ ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

## కాట్రపల్లిలో ఇందిరమ్మ గ్రామ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 15:** కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్ సిరికొండ మల్లయ్య బూర బిక్షపతి సోలాపురం సంజీవరెడ్డి చాగంటి యాదగిరి బొంత సంపత్ అంగోతు ఈరు నాయక్ జాటోతు లాల్ సింగ్ పరికిపండ్ల మల్లేష్ గుగులోతు నరేష్ ఎం ఎస్ యు ఐ నాయకులు చీకటి ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు అందరూ పాల్గొని , సూర్య నరేష్ సంధ్య జ్యోతి మహేష్ లను ఇందిరమ్మ కమిటీ లో ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.

## సెల్ ఫోన్‌కు బానిస అవుతున్న యువత?

**- ఎవరి చేతిలో చూసినా సెల్ ఫోన్లు**



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 15:** నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వల యంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి,కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తు న్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయి.. బాయ్ పలకరి ంపులతోనే సరిపెడుతున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లా డడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించ డమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

---

## తొర్రూరు పట్టణంలో పిచ్చి కుక్కల స్వైరా విహారం.....

**- ఒకేరోజు ఆరవ వార్డు అంబేద్కర్ నగర్‌లో అయిదుగురిని కరిచిన వైనం..... - పట్టించుకోని అధికారులు పాలకులు..... - భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు.... - సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న సామజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు.....**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)అక్టోబర్ 15:** తొర్రూర్ పట్టణంలోని ఆరో వార్డు అంబేద్కర్ నగర్ లో పిచ్చికుక్కలు ఒకేరోజు అయిదుగురిని కరిచిన సంఘటన ఈరోజు చోటుచేసుకుంది. అందులో చిన్నపిల్లలు నలుగురు, పెద్దలు ఒకరు, రెండు మేకలను మూరగుండ్ల రుద్రదీప్(4),మంగళపల్లి చరిష్మా (2),హర్షిత్(2),ఫాయిదా (3),మంగళపల్లి అనిల్ (30) అత్యంత దారుణంగా కరిచాయి. చిన్న పిల్లాడిని జుట్టు పట్టుకొని కరుస్తున్నాయని అడ్డుకోబోయిన అనిల్ కూడా కరిసిన సంఘటన తొర్రూర్ పట్టణ కేంద్రంలో పిచ్చికుక్కలు రోజురోజుకి పెరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.ఈలాంటి దారుణమైన ఘటనకు కారకులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న మున్సిపల్ అధికారులు, పాలకులు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు.ఇప్పటికైనా పట్టణ ప్రజల వీధి కుక్కల బారిన పడకుండా రక్షణ కల్పించాలి పిచ్చి కుక్కలను గుర్తించి వాటిని ఇక్కడి నుంచి తరలించాలని ప్రజలు, స్థానిక నాయకులు సామజిక కార్యకర్త మంగళపల్లి నాగరాజు డిమాండ్ చేశారు.

## చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ రైతుల ధర్నా

**- రైతులపై నిర్లక్ష్య వ్యవహార అధికారులను తక్షణమే తొలగించండి**

**- రైతుల ఫిర్యాదులపై చిన్నచూపు ఎందుకు..?**

**- తొగరు చెన్నారెడ్డి మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్**




**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 15:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కేంద్రంలో తొగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నీ పి ఎ సి యస్ లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి మాట్లాడుతూ..గత పది సంవత్సరాల నుండి భారీ కుంభకోణం జరిగిందని రైతులు ఆందోళన చేస్తూ ఉన్న స్పందించని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చెన్నారెడ్డి మరియు రైతులు అయితే గత రెండు నెలల క్రితం సాధారణ మహాసభ జరిగిందని ఆ రైతు సభల్లో రైతులు సంఘ సీఈఓపై పలు ఆరోపణలు చేసినప్పటికీ ఇప్పటికీ స్పందించని నిర్లక్ష్యపు అధికారుల పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందనది.ఈ నిర్లక్ష్య వైఖరితో రైతులు ప్రాథమిక వ్యవసాయ కేంద్ర సంఘం పనితీరు పైన పలు అనుమానాలకు దారి తీస్తుందని సంబంధిత ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదని తెలియజేస్తూ..అసలు రైతుల యొక్క సొమ్ము భద్రంగా ఉందా? లేదా? అనేటువంటి అనుమానాలను రేకెత్తిచ్చే విధంగా సభ్యుల యొక్క తీరు వ్యవహారం ఉన్న కారణం చేత రైతుల సొమ్ము పై అభద్రతాభావం ఉందని కాబట్టి తక్షణమే చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సొసైటీ పైన విచారణ జరిపినిజాలునిగ్గుతేల్చాల్సినటువంటి అవసరం ఉందని లేదంటే రానున్న రోజుల్లో ఈ యొక్క ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని మాజీ వ్యవసాయ సొసైటీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, రైతులు రాజు, శంకర్, స్వామి, సుభాన్, తదితర రైతులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డికి నివాళు లర్పించిన హరీశ్ రావు

**తొలి అక్షరం/మహబూబాబాద్,అక్టోబర్ 15:** ప్రముఖ రాజకీయ నాయకుడు, ఉద్యమకారుడు నూకల నరేష్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు నివాళులర్పిం చారు. నరేష్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరైన హరీశ్ రావు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హరీశ్ రావు వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, నరేష్ రెడ్డి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు.



## శభాష్ "రవి"

**- వెల్లు విరిసిన రవికి అభినందనలు....**

**- జాతీయ స్థాయిలో (20వ ర్యాంక్)తో సత్తాచాటడు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్15:** మట్టిలో మాణిక్యం లు ఉంటాయని అంటారు తప్ప వాటిని వెతికి పట్టుకొని, ఆమాణిక్యం ను వెలికి తీసినప్పుడే దాని విలువెంటిదో తెలిసేది నానుడి, అనడానికి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించి చిన్నోడు మొక్కవోని పట్టుదల,కఠోర దీక్ష శ్రమతో విద్యాబ్యాసం చేస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో 20 వ ర్యాంక్ సాధించి తన సత్తాను చాటాడు.వివరాల్లోకి వెళ్ళితే శ్రీ రామగిరి గ్రామానికి చెందిన పోతరాజు యాకన్న,జమున దంపతులను కుమారుడు పోతరాజు రవి జాతీయ జాతీయ స్థాయిలో సిఎస్ఐఆర్-జెఆర్ఎఫ్ (20వ ర్యాంక్ )సాధించాడు. రవి ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రం విభాగంలో (పి హెచ్ డి ) చేస్తున్నాడు,ఇటీవలజాతీయస్థాయిలోజరిగినటువంటి, సీఎస్ఐఆర్ఐ-జేఆర్ఎఫ్ కి ఎంపిక అవ్వడం జరిగింది. భారతదేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షకు కొన్ని వేల మంది పోటిపడగా జాతీయ స్థాయిలో 20 వ ర్యాంక్ సాధించి సిఎస్ఐ ఆర్- జేఆర్ ఎఫ్ కు ఎంపికవడం గమనార్హం, రవి జాతీయ స్థాయిలో 20 వ ర్యాంక్ సాధించడం పట్ల శ్రీ జి పి అవెన్యూ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఫౌండర్, ఎండీ, సీఈఓ డాక్టర్ గాజుల ప్రభాకర్,జాతీయ అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పోరండ్ల సోమయ్య వివేకానంద సాంస్కృతిక కళా సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద రెడ్డి సీనియర్ జర్నలిస్టు పోరండ్ల లక్ష్మయ్య ,పలువురు గ్రామస్తులు హర్శం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు క్యారట్లను అమలు చేయాలి

**- ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆదరంలో ర్యాలీ**




**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 15:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకామ్రేడ్ బట్టు అంజయ్య భవనం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడంజరిగింది అనంతరం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య ఏఐఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి యచ్ లింగ్య,తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, జిల్లా నాయకులు యం యాకన్న ఆలకుంట్ల సాయిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెనుక భరత్ పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుసామ పాపయ్య, సిహెచ్ గణేష్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు, కుక్కమూడి యాకయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం సోమక్క, నాయకులు చిర్రా యాకయ్య,హనుమంతు, మహబూబాబాద్ టౌన్ కార్యదర్శి లక్ష్మయ్య,వీరభద్రం, ఐఎఫ్టియు నాయకులు జబ్బర్, పూణేం పాపారావు తదితరులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# గిల్‌ను కాదని బుమ్రాకు అందుకే పగ్గాలు: రోహిత్ శర్మ

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్, న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన భారత జట్టులో పెద్దగా మార్పులేమి లేవు. బంగ్లాతో సిరీస్‌కు 16 మందితో కూడిన భారత జట్టును ప్రకటించగా, కివీస్ సిరీస్‌కు మాత్రం యశ్‌దయాల్‌ను తప్పించి 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. అయితే ఆటగాళ్ల పేర్లు కాకుండా జట్టు ప్రకటనలో ఓ ప్రధాన మార్పు ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా వైస్‌కెప్టెన్‌గా పేర్కొంది. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వైస్ కెప్టెన్ ఎవరనే విషయాన్ని బీసీసీఐ పేర్కొనలేదు. అంతకుముందు శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసిన జట్టుకు మాత్రం శుభ్‌మన్ గిల్‌ను వైస్‌కెప్టెన్‌గా నియమించింది. టీ20, వన్డే ఫార్మాట్లకు గిల్‌ను ఉపసారథిగా ఎంపిక చేసింది. అన్నిఫార్మాట్లు ఆడే ప్లేయర్‌కు సారథి బాధ్యతలు అందివ్వాలనే ఉద్దేశంతో, భవిష్యత్ సారథిగా గిల్‌ను సిద్ధం చేస్తున్నామని బీసీసీఐ పరోక్షంగా పేర్కొంది. కానీ లంక పర్యటనతోనే ఆ ఆలోచన ముగిసింది. తాజాగా, బుమ్రాను వైస్‌కెప్టెన్‌ను చేసింది. దీని గురించి మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా రేపటి నుంచి



బెంగళూరు వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో రోహిత్ మీడియాతో మాట్లాడాడు."బుమ్రా ఎంతో క్రికెట్ ఆడాడు. అతను ఆటను బాగా అర్థం చేసుకుంటాడు. బుమ్రా ఎంతో తెలివైనవాడు. దీని గురించి వ్యూహాత్మకంగా ఎక్కువగా చెప్పలేను. ఎందుకంటే అతను ఓ టెస్టు, కొన్ని టీ20లకు మాత్రమే కెప్టెన్సీ చేశాడు" "జట్టుకు ఏం అవసరమో బుమ్రా గొప్పగా అర్థంచేసుకుంటాడు. నాయకుడు కావాల్సిన పరిస్థితిలో బుమ్రా ముందుకు వస్తాడు. గత కొన్నాళ్లుగా అతను నాయకత్వ సమూహంలో ఉన్నాడు. యువ బౌలర్లకు మార్గనిర్దేశకం చేయడంలో, జట్టు ముందుకు సాగడంపై అంతర్గతంగా జరిగే చర్చలో బుమ్రా ఎప్పుడూ ఉంటాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. కాగా, తొలి టెస్టుకు వర్షం ముప్పు పొంచిఉంది.




# బంగ్లాదేశ ప్రధాన కోచ్‌పై వేటు.. ఏమైందంటే..?

ఆసియాలో మెరుగైన రికార్డు.. పాకిస్థాన్ గడ్డపై చిరస్మరణీయ విజయం.. ఇంకేముంది రెట్టించిన ఉత్సాహంతో భారత పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ కు గట్టి ఎదురుదెబ్బ. వరల్డ్ క్లాస్ బ్యాటింగ్, బౌలింగ్ లైనప్ కలిగిన టీమిండియా చేతిలో బంగ్లాకు ఘోర పరాభవం తప్పలేదు. రెండు టెస్టుల సిరీస్‌లో 2-0తో చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్ పొట్టి సిరీస్‌లోనూ తోకముడిచింది. రెండు సిరీస్‌లు పోగొట్టుకున్న ఆ జట్టుకు మరో షాకింగ్ న్యూస్. సొంతగడ్డపై త్వరలోనే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఉందనగా ప్రధాన కోచ్ చందికా హథురుసింఘేపై వేటు పడింది. అతడిని సస్పెండ్ చేస్తూ ఆ దేశ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అసలు ఏం జరిగిందంటే..?భారత పర్యటనలో టెస్టు, టీ20 సిరీస్‌లలో వైట్ వాష్ కారణంగానే బంగ్లాదేశ్ బోర్డు హెడ్‌కోచ్ చందికా హథురుసింఘేపై వేటు వేయలేదు. గత కొంత కాలంగా బంగ్లాదేశ్ సంచలన విజయాలకు కారణమై అతడిపై సస్పెన్షన్‌కు ఇంకో కారణం ఉంది. నిరుడు భారత్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్ సమయంలో చందికా హద్దు మీరాడు. ఆవేశంతో ఓ బంగ్లా క్రికెటర్‌ను కొట్టాడు. ఆ తర్వాత అతడు చెప్పాపెట్టకుండా సెలవులు తీసుకున్నాడు.

# ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ టెస్టు సిరీస్‌కు దూరం



బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. స్వదేశంలో మరో టెస్టు సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు కివీస్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయం కారణంగా కేన్ విలియమ్సన్ తొలి టెస్టుకు దూరమవ్వగా, ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మెకాలి గాయం కారణంగా టెస్టు సిరీస్ మొత్తానికి సియర్స్ అందుబాటులో ఉండట్లేదని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తెలిపింది. బెన్ సియర్స్ స్థానంలో అన్‌క్యాప్డ్ ప్లేయర్ జాకబ్ డఫీని ఎంపిక చేసినట్లు కివీస్ బోర్డు వెల్లడించింది. శ్రీలంక పర్యటనలో బెన్ సియర్స్ మోకాలి నొప్పితో బాధపడ్డాడు. అయితే గత వారంలో న్యూజిలాండ్‌లో స్కాన్ చేయించుకోగా, తాజాగా గాయం తీవ్రత అధికంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో సియర్స్ స్థానంలో జాకబ్‌ను తీసుకుంది. న్యూజిలాండ్ తరఫున జాకబ్ ఆరు వన్డేలు, 14 టీ20లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 269 వికెట్లు పడగొట్టాడు.కాగా, బెన్ సీయర్స్ ఒక్క టెస్టు, 17 టీ20లు ఆడాడు. ఏకైక టెస్టులో 5 వికెట్లు, టీ20ల్లో 19 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ జట్టు: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్, మైకేల్ బ్రేస్‌వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఒరుర్కే, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ, ఇష్ సోథి (2,3 టెస్టులకు), టిమ్ సౌథి, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

# తుదిజట్టులోకి సర్ఫరాజ్ చోటు దక్కేనా!

బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్ స్వదేశంలో మరో సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తుకు అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. గాయం కారణంగా కీలక బ్యాటర్ కేన్ విలియమ్సన్ దూరమవ్వడం కివీస్‌కు ప్రతికూలంగా మారింది. అయితే భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. కాగా, తొలి టెస్టు ప్రారంభానికి ముందు భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మెడనొప్పితో బాధపడుతున్నట్లు తెలిసింది. మెడనొప్పి కారణంగా గిల్ అసౌకర్యంగా తలను కదిలిస్తున్నాడని, ప్రస్తుతం ఫిజియో పర్యవేక్షణలో ఉన్నాడని జాతీయ మీడియా పేర్కొంది. రేపటి ఉదయానికి గిల్ పూర్తిగా కోలుకోలేకపోతే, సర్ఫరాజ్ ఖాన్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తుందని సమాచారం. ఇటీవల ఇరానీ కప్‌లో సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ సాధించాడు. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. ఇరానీ కప్ ఆడమని, రెండో టెస్టుకు ముందు అతన్ని జట్టు నుంచి బీసీసీఐ విడుదల చేసింది. అయితే సీనియర్ కేఎల్ రాహుల్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న తొలి టెస్టులోనూ సర్ఫరాజ్ నిరాశే ఎదురవుతుందని భావించారంతా. కానీ గిల్‌కు



గాయమవ్వడంతో సర్ఫరాజ్‌కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశం వచ్చింది. కాగా, గిల్ గాయంపై బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు:రోహిత్ శర్మ(కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్

# తొలి టెస్టుకు భారీ అడ్డంకి.. మ్యాచ్ రద్దు!




బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. స్వదేశంలో మరో టెస్టు సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. గాయం కారణంగా కీలక బ్యాటర్ కేన్ విలియమ్సన్ దూరమవ్వడం కివీస్‌కు ప్రతికూలంగా మారింది. కాగా, భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. అయితే తొలి టెస్టుకు వరుణుడు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. మంగళవారం నుంచి బెంగళూరులో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక మ్యాచ్ ప్రారంభమయ్యే బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉంది. టెస్టు ఆటలో మూడు రోజు (శుక్రవారం) మినహా మిగిలిన నాలుగు రోజులు వర్షం పడే ఛాన్స్ ఉంది. మరోవైపు వాతవారణ శాఖ ఈ వారం రోజులు బెంగళూరులో వర్షం పడే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటికే ఎల్లో వార్నింగ్ కూడా ఇచ్చింది. శుక్రవారానికి ఆరెంజ్ వార్నింగ్‌గా కూడా మార్చే అవకాశం ఉంది. మోస్తారు వర్షం కురిస్తే మ్యాచ్‌ను సజావుగా సాగించే అవకాశం ఉంటుంది. చిన్నస్వామి స్టేడియానికి ఆధునిక డ్రైనేజి వ్యవస్థ కలదు. అయితే అవుట్‌ఫీల్డ్ సిద్ధమవ్వడానికి డ్రైనేజీ వ్యవస్థతో పాటు సూర్యని సాయం అవసరం. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగించాడు. దాదాపు రెండున్నర రోజుల పాటే ఆట సాగింది. కానీ టీమిండియా అద్భుత పోరాటంతో మ్యాచ్‌ను గెలిచింది.జట్టు వివరాలుభారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్).న్యూజిలాండ్: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్, మైకేల్ బ్రేస్‌వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఒరుర్కే, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, బెన్ సీర్స్, ఇష్ సోథి (2,3 టెస్టులకు), టిమ్ సౌథి, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

# సుశాంత్ ఇంటిని కొనేసిన ఆదాశర్మ

## - పబ్లిసిటీ కోసమే అన్న విమర్శలను తోసిపుచ్చిన నటి



బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన తరవాత ఆ ఇంటిని రీమోడలింగ్ చేసి ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు. గతంలోనూ ఈ ఇంటిపై అదా ఇలాంటి కామెంట్సే చేశారు. సుశాంత్ ఇంటిని చూడగానే తనకు ఎంతో పాజిటివ్‌గా అనిపించిందన్నారు. అందుకే కొన్నట్లు వెల్లడించారు. మొత్తం రీమోడలింగ్ చేశానన్నారు. మొదటి అంతస్తుని గుడిలా మార్చేసి నట్లు చెప్పారు. ఒక గదిని మ్యూజిక్ రూమ్‌గా, మరో దాన్ని డ్యాన్స్ స్టూడియోగా చేశానన్నారు. టెర్రస్ మొత్తం గా÷-డర్గ÷న్‌లా మార్చేసినట్లు తెలిపారు. నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న ఆత్మహత్య చేసుకున్నారు. తన నివాసంలోనే ఉరి వేసుకున్నారు. సినిమాల్లో అవకాశాలు లేకపోవడం, వ్యక్తిగత కారణాల వల్ల మానసిక కుంగుబాటుకు గురి కావడంతోనే ఆయన మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఇప్పుడు అదే ఇంటిని అదా కొనుగోలు చేసి అందులోకి షిఫ్ట్ కావడంతో బాలీవుడ్‌లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# ఇడ్లీ కొట్టుతో వస్తోన్న నిత్యామీనన్



ఎంచుకునే ప్రతి పాత్రలోనూ తన సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పిస్తుంటుంది అందాల తార నిత్యామేనన్. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న ఈమె.. తమిళ కథానాయకుడు ధనుష్‌తో కలిసి 'ఇడ్లీ కడై'(ఇడ్లీ కొట్టు) అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. 'కొత్త ప్రకటన.. కొత్త ప్రయాణం... 'ఇడ్లీకడై' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది నిత్య. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైనట్లు చిత్రవర్గాలు తెలిపాయి. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ధనుష్ తెరకెక్కిస్తున్నారు. డాన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ప్రకాశ్‌రాజ్, షాలినీ పాండే తదితరులు నటిస్తున్నారు. 'తిరు' చిత్రంలో స్నేహితులుగా కనిపించి అభిమానుల్ని అలరించిన ధనుష్, నిత్య.. మరి ఈసారి తెరపై ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.


# టెంపుల్ ట్రెజరీ ఆధారంగా నాగబంధం




'పెదకాపు' చిత్రంతో పరిచయమైన విరాట్‌కర్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. నభా నటేశ్ కథానాయిక. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, తారక్ సినిమాస్ సంస్థలతో కలిసి ఎన్.ఐ.కె.స్టూడియోస్ పతాకంపై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పకులు. ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నిచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు అజయ్ భూపతి గౌరవ దర్శకత్వం వహించారు. ఏషియన్ సునీల్ చిత్రబృందానికి స్క్రిప్ట్‌ని అందజేశారు. తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి ఆలయంలో నిధి, పూరి జగన్నాథ ఆలయంలో రత్న భాండాగారాన్ని తెరిచిన తర్వాత గుప్తనిధుల అంశం చర్చనీయాంశంగా మారింది. నాగబంధం రక్షణలో ఉన్న అలాంటి 108 దేవాలయాలతో ముడిపడిన కథ ఇది. భక్తి, సాహసాలు, అంతుచిక్కని రహస్యాలతో ఓ శక్తిమంతమైన కథని తయారు చేశారు అభిషేక్ నామా. ఈ నెల 23 నుంచే రెగ్యులర్ చిత్రీకరణని ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తామని సినీ వర్గాలు తెలిపాయి. కథానాయకుడు విరాట్‌కర్ణ మాట్లాడుతూ ఈ సినిమా చాలా బాగుంటుంది. చిరంజీవి చేతులమీదుగా ప్రారంభం కావడం ఆనందంగా ఉందని అన్నారు. ఐశ్వర్య మేనన్, జగపతిబాబు, జయప్రకాశ్, మురళీశర్మ, బి.ఎస్.అవినాశ్ తదితరులు నటిస్తున్నారు.

# కొత్త సినిమాను ప్రారంభించిన సాయిదుర్గా తేజ్

వైవిధ్యమైన కథలు ఎంచుకునే హీరోల్లో సాయి దుర్గా తేజ్ ఒకరు. 'విరూపాక్ష', 'బ్రో' తర్వాత




ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్త సినిమాను ప్రకటించారు. ఎస్‌డిటి18 వర్కింగ్ టైటిల్‌తో ఇది తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం కానున్నారు. 'ధైర్యాన్నే తన కవచంగా, ఆశనే ఆయుధంగా చేసుకున్న ఈ వ్యక్తి అందరికోసం నిలబడతాడు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే' అనే క్యాప్షన్‌తో ఓ వీడియోను విడుదల చేస్తూ చిత్రబృందం సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

# గేమ్‌ఛేంజర్‌కు పోటీగా తండేల్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న ప్రాజెక్ట్ తండేల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు చాలా రోజుల క్రితమే ప్రకటించగా.. తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ మరో వార్త తెరపైకి వచ్చింది. తాజాగా తండేల్ సంక్రాంతి బరిలో నిలువబోతుందన్న అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న గేమ్ ఛేంజర్ 2025 జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద గేమ్ ఛేంజర్‌తో పోటీ పడటం ఖాయమైపోయినట్టే. మరి తండేల్ రిలీజ్‌పై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. తండేల్‌లో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్రలో నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని




గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడం విశేషం. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు.

# వాళై చిత్రంతో అద్భుత నటన

## - దర్శకుడి ప్రతిభ అంటున్న నటి నిఖిలా విమల్

తాను ఒక పరికరాన్ని మాత్రమేనని, దర్శకుడు తనకు నచ్చిన రీతిలో మలచుకున్నారని హీరోయిన్ నిఖిలా విమల్ అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఆయన స్వీయ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'వాళై'ఇటీవల విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో పూంగొడి టీచర్‌గా కీలక పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించిన నిఖిలా విమల్ చిత్రంలో నటించిన తన అనుభవం, పూంగొడి టీచర్ పాత్రను దర్శకుడు మలిచిన తీరు వర్ణించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వాళై' సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప విషయం. ఆ పాత్రకు తగినట్టుగా దర్శకుడు నన్ను మలుచు కున్నారన్నారు. నేను ఒక పరికరాన్ని మాత్రమే. 'కర్ణన్' చిత్రంలో హీరోయిన్ రజీషా విజయన్ పాత్రకు డబ్బింగ్ చెప్పడానికి చెన్నైకి రాగా ఆ సమయంలోనే 'వాళై'చిత్రం గురించి దర్శకుడు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం చిత్రాన్ని నిర్మించి, అందులో నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్రను ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.



# బాబా సిద్ధిఖీ హత్య.. సల్మాన్ ఖాన్ వై-ప్లస్ భద్రత

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌కు షాక్ తగిలింది. నటుడికి అత్యంత సన్నిత సంబంధాలున్న బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ లక్ష్యంగా చేసుకొని ఈ నెల 12న కాల్చి చంపింది. ఆ తర్వాత సల్మాన్ గెలాక్సీ అపార్ట్‌మెంట్ పరిసరాలు నిర్మానుష్యంగా మారాయి. అక్కడ ఎవరూ సెల్ఫీలు, వీడియోలు తీసుకోకుండా పోలీసులు నిషేధం విధించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పోలీసులు చుట్టుముట్టారు. మీడియా సిబ్బందిని అనుమతించడం లేదు. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య నేపథ్యంలో సల్మాన్ ఖాన్‌కు అదనపు భద్రతను భారీగా పెంచారు. సల్మాన్ ఖాన్ భద్రతను వై ప్లస్‌కి అప్‌డేట్ చేశారు. ఎస్కార్ట్ వాహనం కూడా ఏర్పాటు చేశారు. అలాగే, శిక్షణ పొందిన సాయుధ కానిస్టేబుల్ సైతం వెంట వెళ్లనున్నాడు.సిద్ధిఖీని హత్య చేసింది తామేనని లారెన్స్ బిష్ణోయ్ ప్రకటించిన నేపథ్యంలో భద్రతను పెంచుతూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ



నిర్ణయం తీసుకున్నది. ఇక సల్మాన్ ఖాన్ ఎక్కడికి వెళ్లినా పోలీసుల నిఘాలోనే ఉండనున్నాడు. సల్మాన్‌కు చెందిన పన్వేల్ ఫామ్‌హౌస్ చుట్టూ పోలీసులు భద్రతను పెంచారు. ఫామ్ హౌస్‌లోకి వెళ్లి, వచ్చే వారిని పర్యవేక్షించేందుకు సిబ్బందిని సైతం నియమించారు. సల్మాన్ ఖాన్‌ను హత్య చేస్తామంటూ గతంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాబా సిద్ధిఖీ హత్యకు గురవడం.. ఘటనకు ఆ గ్యాంగ్ బాధ్యత వహించడం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లోనూ సల్మాన్ చంపేందుకు విఫలయత్నం జరిగిన విషయం తెలిసిందే. అతని కారును ఆపి ఏకే 47 రైఫిల్‌తో దాడి చేయాలని ప్రణాళిక వేయగా.. ముంబయి పోలీసులు కుట్రను భగ్నం చేశారు.